

# మరీచిక

## అమంతం

(మోడల్: భావన — ఫొటో: బి. పి. రెడ్డి)

సీలింగుసున్న ఆఫీసు ఫాన్. నిస్సత్తువగా తిరుగుతోంది తన గానుగ జీవితానికి విసుగెత్తి. అంతకన్నా విసుగ్గా ఆలోచిస్తోంది ఫానుక్రింద కూర్చున్న కలెక్టర్ సుజాత. ఫాన్ గాలికి ఆమె నల్లని ముంగురులు తెల్లని ఫాల భాగంపయి ఆడుతున్నాయి. మధ్యలో వున్న ఎర్రటి బొట్టుపై అటూ యిటూ కదులుతూంటే నలుపూ ఎరుపూ కల ఆ యింద్ర ధనస్సును వెక్కిరిస్తున్నాయి. ఈ రోజు తను ఎంతో ప్లాను వేసుకొంది. కాని అర్జంటూ-కాన్ఫిడెన్షియల్ అంటూ వచ్చిన టపా చాలాచాలా చికాకు కల్గించింది. ఎప్పుడూ జీవితంలో డిస్సప్పాయింట్‌మెంటే. అందరూ అనుకుంటారు తనకేమని. నిజమే తను అయ్యేయస్ ప్యాసయింది వెంటనే యీ కలెక్టర్ వుద్యోగం వచ్చింది పైగా చాల అందమయిందని తనకూ తెలుసు. ముప్పై పడిదాటుతోంది. అందుకే తననిచూసిన వాళ్ళంతా.... తన్ను చూసి యీర్ష్యపడతారు. కాని తను బంగారు సంకెళ్ళలో వుంది. యీ హోదా.... వుద్యోగం లేకపోతే హాయిగా ఎవరినో కట్టుకుని బాదా బంది లేకుండా పిల్లలని కనుకుంటూ సంసారం చేసుకొనేది. ఒకొక్కసారి యీ వంటరి జీవితం దుర్భరంగా కన్పిస్తూంది. శాపగ్రస్త అయిన దేవతలా ఫీలవుతూంది. తన వంటరితనం వదలించుకోడానికి వివాహం చేసుకుందామంటే తనలాంటి హోదా వున్నవాడు దొరకాలి. అదే పెద్ద ప్రాబ్లెమ్ అయికూర్చుంది.

కాన్ఫిడెన్షియల్ లెటరు మళ్ళా చదివింది. ఇంటీరియర్ ఫారెస్టులోని ఖరీదుఅయిన కలప టీను ఆఫీసరు కుమ్మక్కుతో కాంట్రాక్టరు బోర్డరు దాటేస్తున్నారని, వెంటనే వెళ్ళి చెక్ చేయమని తాఖీదు. విసుగ్గా విసిరేసింది. టేబిల్ పయిని ఫాన్ గాలికి రెపరెపలాడుతోంది. ఇక తప్పదు తను బయలుదేరాలని నిర్ధారణ చేసుకుంది వెంటనే పి.ఏ కోసం బజర్ నొక్కబోయింది. అప్పుడు జ్ఞాపకం వచ్చింది ఇది కాన్ఫిడెన్షియల్ వ్యవహారం అని ఎవరికిచెప్పకూడదనీ. మళ్ళీ ఒకసారి విసుక్కుంది. వాచీ కేసి చూసుకుంది. అప్పుడే చిన్నముల్లు అయిదు దాటింది. ఎంత త్వరగా తెమిలినా ఆరు గంటలుకు కాని తెమలలేదు. వెళ్ళవలసింది నలభై మైళ్ల దూరం. పైగా కచ్చా రోడ్డు అవటం మూడు గంటలు పడుతుంది. ఎలాగయినా తొమ్మిదవుతుంది ఆ వూరు చేరేసరికి.

వెంటనే డ్రైవరు అప్పన్నకి కబురు పంపింది నిముషాలో వచ్చాడు

"అప్పన్నా ప్రయాణంవుంది. అరగంటలో తయారవు" ఆర్డరు వేసింది

ఎక్కడికి అని అడగకూడదని వయస్సు మళ్ళిన అప్పన్నకి బాగా తెలుసు

"ఎంత దూరం అమ్మగారూ" అదే ప్రశ్న మార్చివేశాడు డ్రయివరు అప్పన్న

"సుమారు నలభై మైళ్ళు వుంటుంది. పెట్రోలు సరిపోతుందా" తిర్గి ప్రశ్నించింది సుజాత.

"సరిపోతుందమ్మగారూ...." అప్పన్న సవినయంగా సమాధానం చెప్పాడు.

"సరే నీవూ దఫేదారూ టిఫిను తినాలంటే తిని పావుగంటలో రడీ కండి" అంటూచెప్పి, యింటికి ఫోనుచేసి తండ్రికి చెప్పింది. తను యీ రాత్రికి అర్జంటుగా కేంపుకి వెళుతున్నట్టు.

తనూ లేచి కాస్త రిఫ్రెష్ అయ్యింది. ఫ్లాస్కులో కాఫీ పోసుకొని సిప్ చేస్తూ కూర్చుంది. వెంటనే, ఫోను తీసి యస్ పి నెంబర్ డయిల్ చేసింది

"హల్లో....దిసీజ్ కలెక్టర్ సుజాత స్పీకింగ్ ....గుడీవినింగ్.... అ.... నేను యిప్పుడే బయలుదేరుతున్నా నల్లమిలి గెస్ట్‌హౌస్‌కి.... ఆ... ఫారెస్టు ప్రాడ్యూస్ దొంగతనంగా పట్టుకొని పోతున్నారట.... యిప్పుడే రిసీవ్ చేసుకున్నా....నన్నే స్వయంగా వెళ్ళమన్నారు.... కూడా ఎవ్వరిని యిక్కడ నుంచి తీసుకొని వెళ్ళటంలేదు ... తెలిసిపోతుందనీ.... అందుకె నల్లమిల్లి డి. యస్. పీ నీ, యిదరు యస్సైలునూ మిగతా ఫోర్సుతో, ఫైర్ ఆరమ్స్‌తో. సరిగ్గా తొమ్మిదింటికి నల్లమిల్లి గెస్టుహౌస్‌కి రమ్మనండి.... వాళ్ళకి నేను యినస్ట్రక్షన్సు యిస్తా.... సరిపోతుంది.... సీనులోకి వెళ్ళద్దంటారా.... చూస్తా....నో-నో.... భోజనం అక్కడే తీసుకుంటా.... ఆల్ రైట్ థేంక్యూ....' రిసీవర్ క్రేడిల్ మీద పెట్టేసింది. కుర్చీలో వెనక్కి జారగిలబడింది

డఫేదారు జాన్ వచ్చి జీప్ రడీ అయిందని చెప్పాడు. జాన్ కుర్రవాడు. డవాలా తీసేస్తే ఆఫీసరులా ఉంటాడు. పైగా బాకులా వుంటాడు. చాలా సిన్సియర్‌గా పనిచేస్తాడు. వాడు చేసిన

**సుజాత మొహం మీద వెచ్చటి గాలి తగిలింది. సుజాతకి అరంకాలేదు. మెడమీద, మొహంపైన వెచ్చటి బరువైన వూపిరి తగిలింది. పీడకల కన్నట్టుగా కళ్ళు తెరిచింది...**



పనిలో తప్పు పట్టడం కష్టం. ఇంతవరకూ వాడిమీద ఎ బ్లాక్ మార్కూ లేదు. సుజాతకి వాడంటే చాల మంచి అభిప్రాయం.

సుజాత బయలుదేరింది. ఫ్రంటు సీట్లో ఎక్కీ ఎక్కగానే జీపు కదిలింది. వెనకాల సీట్లో ఫైల్సూ ట్రావెలింగ్ కిట్ పట్టుకొని జాన్ కూర్చున్నాడు. డ్రయివరు అప్పన్న ముసలాడయినా చాలా జాగ్రత్తగా నడిపిస్తాడు జీపును.

జీపు ఊరు దాటి నాల్గుమైళ్ళ అవతలనున్న క్రాసురోడ్డు దగ్గరకు వచ్చింది. జీపు స్లోచేసి "ఎటు పోనియ్యమంటారు" అన్నాడు అప్పన్న.

"నల్లమిల్లి డాక్ బంగళా"- సుజాత తాపీగా సమాధానం చెప్పింది. డ్రయివరు ఆశ్చర్యంగా చూశాడు. సుజాత ఒక చిరు నవ్వు నవ్వింది. డ్రయివరు ముసలాడు గాబట్టి సరిపోయింది గాని ఇంకే పడుచువాడయినా, స్టీరింగు పట్టు తప్పేవి. ఆ నవ్వుకి.

నల్లమిల్లి రోడ్డు అని చెప్పేటట్టుగా, గతుకులు ప్రారంభం అయ్యాయి. జీపు లేస్తూ పడుతూ పోతోంది. అప్పుడే వెన్నెల రోడ్డుని పరచుకుంటోంది. జీపు వెనకాల దుమ్ము లేస్తూ పక్కనున్న పచ్చటి పంట పొలాలపై స్ప్రే చేస్తోంది. జీపులో ఎవ్వరూ మాట్లాడటం లేదు. అధికారి అనుమతిలేనిదే మాట్లాడ కూడదన్న సంగతి తెలిసిన అప్పన్న స్టీరింగు పైనే దృష్టి సారించాడు. గతుకులోపడినప్పుడల్లా జాన్ అసహనంగా ఫీలవుతున్నాడు. పట్టీపట్టనట్టుగావున్న కునుకు, జీపు కుదుపుకి భగ్నమవుతోంది. తల సీటుపై వాల్చి, మాగన్నుగా చూస్తోంది సుజాత. పక్కనుంచి చల్లటి గాలి వీస్తోంది. పొద్దుటి నుంచి ఫానుగాలితో విసుగెత్తిన సుజాతకి చాల హాయి అనిపించింది. సుజాతకి మళ్ళా ఒంటరితనం ఆవరించింది. తన గురించిన ఆలోచనలు.... అంతకంటే ఆమె తల్లీ తండ్రీ గురించి తను ఆయ్యేయస్ సెలెక్టు అయిందంటే ఎంతో ఆనందించారు. నాన్నగారు ఎవ్వరితో మాట్లాడినా తన గురించి పొగడకుండా వుండేవారుకాదు. కొడుకయినా, కూతురైనా తనే అని మురిసిపోయారు. కానీ ....రెండేళ్ళ నుంచి వాళ్ళకు తనో విడిపడని చిక్కు ప్రశ్నై కూర్చుంది. తన పెళ్ళి గురించే వాళ్ళ ఆలోచన- వాళ్ళు పైకి అంటున్నారు. తను పైకి నవ్వేసినా- లోపల వాళ్ళకంటే ఎక్కువగానే బాధపడుతూంది.... ఏం జర్గుతుందో....

జీపు గోతిలో పడినట్టుంది. ఒక్క కుదుపు కుదిపింది. సుజాత ఆలోచనలోంచి తెప్పరిల్లింది.

రోడ్డు నిర్మానుష్యంగా వుంది అప్పుడప్పుడు కీచురాళ్ళు చేసే గొడవ తప్పించి.

"ఎంత దూరం వచ్చాం అప్పన్నా ?" కళ్ళు తిర్గి మూసుకొనే అడిగింది.

"ఇంకా ఆయిదు మైళ్ళు వుందమ్మా" అప్పన్న జవాబు - జీపు పడుతూ లేస్తూ వెడుతోంది- అప్పుడే ఎనిమిదిన్నర దాటింది

"జాగ్రత్తగా పోనీయ్" నెమ్మదిగా చెప్పింది డ్రైవరుకు- అలా అందో లేదో- జీపు వెనక చక్రం గోతిలో పడింది జాన్, డ్రయివరూ పావుగంట అవస్థపడితేనే గానీ, చక్రం గోతిలోంచి రానంది.

జీపు కదిలింది. సుజాత మళ్ళీ ఆలోచనలో పడింది. క్రొత్తవేవీ కావు- తెలుగు సినిమా సీన్సులా అవే.... ఎంత సేపయ్యిందో తెలియదు.

"అమ్మగారూ" డ్రైవరు అప్పన్న పిలుపుతో ఆలోచనల్లోంచి బయటపడింది. 'ఏం' అన్నట్టుగా చూసింది.

"పెట్రోలు అయిపోయిందండీ." అప్పన్న నెమ్మదిగా చెప్పాడు. అప్పటివరకూ జీపు ఆగిన సంగతే చూడలేదు. సుజాతకి వళ్ళుమండింది.

"అదేంటి.... నలభై మైళ్ళు వస్తుందని చెప్పావుగా...., మరెలా అయిపోయింది." విసుగూ,కోపంతో, చాలచికాకుగా అడిగింది- అప్పన్న తడబడాడు.

"తమరు యీ రూటని చెప్పలేదుగదండీ ... గతుకుల రోడ్డులో పెట్రోలు అంత మైలేజీ యియ్యదండీ.... పైగా యిందాక చక్రం గోతిలో పడ్డప్పుడు పెట్రోలు చాలా ఖర్చయినా దండి" డ్రైవరు సంజాయిషీ యిచ్చాడు.

సుజాతకి డ్రైవర్ని తిట్టడానికి మనస్కరించలేదు. తనే పొరపాటు చేసింది. వాడికి సరిగ్గా చెప్పివుంటే యీ పరిస్థితి రాకపోను.

"ఇంకా ఎంతదూరం వుంది?" ప్రశ్నించింది సుజాత. "నాల్గు మైళ్ళు వుంటుందండి" అప్పన్న సమాధానం చెప్పాడు. చుట్టు పక్కల చూసింది సుజాత. కనుచూపు మేరలో ఏంఅలికిడీ లేదు.... యిటుగా బస్సుకాదు కదా లారీ కూడా రాదు. ఏం చెయ్యాలో సుజాతకు అర్థంకాలేదు.

"మరిప్పుడెలా?" ఎప్పుడూ యిలాచేయ్, అలా చేయ్ అని ఆర్డర్లు వేసే సుజాత అప్పన్నని అడిగింది.

"మైలు దూరం నడచి వెడితే గోపాల పట్నం వుందండి. అక్కడ సైకిలు పుచ్చుకొని నల్లమిల్లి వెడితే పెట్రోలు దొరుకుతుందండి. అంతా గంట లోపుగా వస్తానండీ" అంటూ డబ్బాపుచ్చుకొని బయలు దేరాడు అప్పన్న. సుజాత యింకేమీ చెప్పలేదు. "ఊ.త్వరగా పో" అంది.

సుజాతకి విసుగూ, కోపం, చిరాకూ అన్నీ వచ్చాయి

ఖర్మ ఈ రోడ్డు పైన బస్సుకాదుకదా. లారీలు కూడాపోవు. రహస్యంగా రావాలని ఈరూటు పట్టించా ఫూలిష్‌గా తనలో తానే గొణుక్కుంటూ నొసలు కొట్టుకుంది.

పెండ్లికూతురు వంటి మీద తెల్లని చీరలా వెన్నెల మెరుస్తోంది. ఖరీదయిన ఏ.సి హాలులా చల్లగావీస్తోందిగాలి. రైతులు చల్లిన ఎరువుల వాసన కొద్దిగా వేస్తోంది అక్కడక్కడ కొక్కిరాయిలు అరుస్తున్నా. వాతావరణం ప్రశాంతంగా వుంది.

సుజాత జీపు ఫ్రంటు సీటులో, దిండు సవరించుకొని జారగిలాపడుకొంది. వెనుక సీట్లోంచి దిగిన జాన్ జీప్‌కి దూరంగా నిలుచున్నాడు చల్లగాలికి సుజాతకి కళ్ళు మూతలు పడుతున్నాయి.... అలా ఎంతసేపయిందో తెలియదు.

సుజాత మొహంమీద వెచ్చటి గాలి తగిలింది. సుజాతకి అర్థంకాలేదు. మెడ మీద మొహంపైన వెచ్చటి బరువైన వూపిరి తగిలింది. పీడకల కన్నటుగా హఠాత్తుగా కళ్ళు తెరిచింది. జాన్ తన మొహం మీద ముఖం పెట్టి, విండ్‌స్క్రీన్‌పై చెయ్యి ఆన్చి నించున్నాడు; తను ఏమాత్రం కదలినా. జాన్ మొహాన్ని తాకాలి. చీకట్లో పామును చూసినంతగా భయపడింది.

"జాన్" కెవ్వున కేకేసినట్లుగా అరచింది-

జాన్ తడబడి ఒక్క అడుగు వెనక్కివేశాడు-వెన్నెల వాడి మొహం మీద పడుతోంది-వాడి కళ్ళలోని ఎర్ర జీరలూ, వాటి వెనకే వున్న ఆకాంక్ష కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నాయి. వాడు కదలటంలేదు. అలాగే నిల్చున్నాడు చూపులు తన గుండెల్లోకి గుచ్చుతూ వాడి కళ్ళు ఏదో ఆశతో వెదుకుతున్నాయి. సుజాతకి పరిస్థితి అర్థం అయ్యింది తను ఒంటరిగా వున్న ఆడది.... బరితెగించిన వాడు జాన్.... నోరు తెరిచి నిల్చున్న పులిని చూసిన మేకపిల్లలా వణికింది సుజాత. అంతవరకూ ...మెలో అణువణువునా మెదలుతున్న అధి

పాడుమాటలు

-సాయికృష్ణప్రసాద్






ప్రేమ పెళ్లి

"మీ వారు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారటగా?" హేమను అడిగింది ప్రేమ.

"అవునండీ; ఎవర్నో ప్రేమించి నన్ను పెళ్ళి చేసుకున్నారు" ఠక్కున చెప్పింది హేమ.

-మురళీ భారతి (గుంటూరు)

కారం, హోదా, డాబూ, దర్పం. సూర్యుని చూసిన చీకటిలా మయమయ్యాయి. మామూలు సాదా ఆడదానిలా మిగిలిపోయింది సుజాత.

అరుద్దామంటే నోరు పెగలడంలేదు అరచి గీపెట్టినా 'ఓ' అని పలికే ప్రాణి చుట్టుపక్కలలేదు. ఎలా....? ఏంచెయ్యాలి....? సుజాత ఆలోచించలేకపోతోంది-వెర్రిగా జాన్‌కేసి చూసింది-గొర్రెపిల్లని చూసిన తోడేలు కళ్ళలా, వాడి కళ్ళు ఎర్రగా వెలుగుతున్నాయ్. సుజాత గుండె రెలు యింజనులా దడా దడా కొట్టుకుంటోంది.

ఏమనుకున్నాడో ఏమో....పదడుగులు వెనక్కివేశాడు జాన్....అప్పటిదాకా బిగబట్టిన వూపిరి ఒక్కసారి వదిలింది. దూరంగా పడగ విప్పినించొన్న పాముని చూసిన కప్పపిల్లలా గజగజలాడింది.

జాన్ విసురుగా జేబులోంచి సిగరెటు తీసి వెలిగించి, గుప్పుమని పొగవదులుతున్నాడు-వాడి వాలకం చూస్తూన్నకొద్దీ సుజాతలో గాభరా పుట్టుకొస్తోంది అదురుతున్న మనస్సుని కూడదీసుకుంది-అయినా వాడి వాలకం చూస్తే భయంకరంగావుంది-తనా వంటరి ఆడది అదుకోడానికి ఎవ్వరూ లేరు.... వాడుయింకాతెగిస్తే.. ఆ ఆలోచన వచ్చేసరికి సుజాత నవనాడులూ కుదించాయి.... ఇంక ఆలోచించలేకపోయింది-విడివడిన చీర, చిరిగిన జాకెట్టూ... చెదరిన జుట్టూ.... గాట్లు పడ్డబుగ్గలూ - భరించలేకపోయింది. చివరికి తన జీవితం ఇలా అంతం కావలసిందేనా....తను ఇంక 'రేపటిని' చూడగలదా?

జాన్ కాలుస్తూన్న సిగరెట్టు విసురుగా విసిరేసి రెండో సిగరెట్టు అంటించాడు-సుజాత మనస్సుని కూడదీసుకుంది-జెట్ విమానంలా ఆలోచించడం మొదలు పెట్టింది-భయంతో కళ్ళు



పడిదస్తా

"ఏమిటోయ్ ఆ నిచ్చెనన్నీ వరస పెట్టి కొంటున్నావు?" ఆశ్చర్యంగా అడిగాడు రామారావ్ రంగారావ్‌ని

"ఏం లేదు. ఆ రివయిత్రి నవల్నింటే పడిదస్తానంది మా ఆవిడ... అది నిజంచేస్తుందేమో చూద్దామని" అన్నాడు రంగారావ్

-మురళీ భా.తి గుంటూరు)

మూసుకుంది-

జాన్ బలమైన చెయ్యి సుజాత బుగ్గమీద వెచ్చగా పడింది సుజాత ఉలిక్కిపడింది అరివ దానికి నోరు పెగలేదు. జాన్‌కేసి వెర్రిగా చూసింది జాన్ ఒక్క అడుగు వెనక్కి వేశాడు- సుజాత సిగ్గో క్కగా జరిగింది. జాన్ చెయ్యి పుచ్చుకుని 'జాన్" అని గోముగా అంది

జాన్ విచిత్రంగా సుజాతకేసి చూశాడు.

"యిలారా జాన్" ప్రక్కనే చోటు చూపిస్తూ చెప్పింది.

జాన్ సుజాత కళ్ళలోకి సూటిగా చూశాడు జాన్ కళ్ళలోని ఎరుపూ. కసి, కైపూ. సుజాత గుండెల్ని పిండేస్తున్నాయి.

"రా.... కూర్చో!" మళ్ళా ప్రేమగా అంది ప్రక్కనున్న చోటు చూపిస్తూ.

అనుకోని ఈ పరిణామానికి జాన్ అవాక్కయిపోయాడు అచేతనంగా అలా చూస్తూ నిలబడ్డాడు.

తన చేతిలోవున్న జాన్ చేతిని నొక్కుతూ "అలా నిలబడ్డావేం? రా ...కూర్చో ..." చాల ఆప్యాయంగా పిల్చింది-

"అమ్మగారూ.....!" జాన్ నోటి వెంట అప్రయత్నంగా వచ్చింది.

'పిలుస్తే వినపడలేదా ... రా....కూర్చో."

చేయిపట్టుకొని లాగి పక్కన కూర్చోపెట్టుకుంది సుజాత.

జాన్ అప్రతిభుడయ్యాడు. వాడి మనస్సులో అంతవరకు రేగిన కసీ, కైపూ ఈ మార్పుకి తట్టుకోలేక పోతున్నాయ్.

"జాన్" పిలిచింది సుజాత; జాన్ చేతిని ఒళ్ళో పెట్టుకొని ప్రేమతో నిమురుతో.

"అమ్మగారూ...." జాన్‌కి నోటమ్మట యింకో మాట రావటం లేదు.

"నీతో చాలా కాలం నుంచీ. ఒక్కమాట చెప్పాలనుకున్నా జాన్-కానీ....నా ఉద్యోగం అంతస్తూ, హోదా....అధికారం అడ్డు వస్తున్నాయి." సుజాత జాన్ చేతిని నిమురుతూ అంది-

జాన్‌కి సుజాత ఏమంటోందో అరంకావటం లేదు. ఆమెకీ తన మీద ఒటువంటి వుద్దేశ్యమే వుందా? జాన్ మెదడు స్తంభించింది. జాన్ సుజాతకేసి చూశాడు.

"అవును జాన్....నీతో ఎలా చెప్పాలో తెలియటం లేదు" జాన్ చేతిని మరీ గోముగా నొక్కుతూ అంది

జాన్‌కి చాల ధైర్యం వచ్చింది ఊపిరి పదునెక్కింది కళ్ళు సంతోషంతో మెరుస్తున్నాయి-

చెప్పు సుజీ.... నీ మనసులోని మాట" వత్తిపలుకుతూ చాల తెగింపుగా అన్నాడు. సుజాతకి కాస దగ్గరగా జరిగాడు. ఒళ్ళూ ఒళ్లూ రాసుకుంటున్నాయి జాన్‌లో వేడిపుటి తియ్యటి ఊహలు సృషిస్తోంది. సుజాత జాన్ చేతిని వదలకుండా. ప్రేమగా నిమురుతోంది. సుజాత చెప్పడం మొదలు పెటింది.

'జాన్....నిన్ను చూస్తుంటే నీ వడిలో తల పెటుకొని హాయిగా నిద్రపోవాలని. నీ చేతితో అన్నం కలిపించుకొని తినాలనీ నీ దగ్గరేవుండి పోవాలనీ....యింకా....ఏదేదో అనిపిస్తోంది" సుజాత ఆపింది.

"సుజీ.." సుజాత చేతిని తన చేతిలోకి తీసుకుంటూ వెర్రిగా అన్నాడు

"అవును జాన్....నిన్ను చూస్తుంటే అచ్చు మా అన్నయ్య గుర్తుకు వస్తున్నాడు. వాడూ నీలాగే. నీ అంతే వుండేవాడు. మున్ముందిలా నీ వాలికే....ఏం తేడాలేదు...." సుజాత చెప్తోంది-

జాన్ చేతులు పట్టుతప్పాయి సుజాత చేయి జాన్ చేతి నుంచి జారిపోయింది.

సుజాత అదేమీ పట్టించుకోవటంలేదు. చెప్పుకుపోతోంది.

"ఆ రోజు యింకా జ్ఞాపకం. నేను 'అయ్యేయస్'లో సెలెక్టు అయ్యానని. ఎక్కడో క్యాంపులో వున్నవాడికి తెలిసింది. సంతోషంతో బయలుదేరి కారు చెడిపోతే మోటారుసైకిలుపై అరవై మైళ్ళ స్పీడులో వస్తూ. చెట్టుకు గుద్దుకొని చచ్చిపోయాడు. నేను యీ స్థితికి వచ్చానంటే అన్నయ్యే కారకుడు. కాని వాడిని మాత్రం నేను చూడలేకపోయా-వాడి కంట్లో వెలుగుని ఒక్కసారి చూద్దామనుకున్నా-ఆ అదృష్టం లేకుండాపోయింది."

సుజాత వెక్కి వెక్కి ఏడుస్తోంది. జాన్ వడిలో వాలిపోయింది.

జాన్‌లోని కసీ. కైపూ దిగిపోయాయ్. కళ్ళలోని ఎర్రజీరలు మాయమయ్యాయి. వాటి స్థానంలో నిలచిన కన్నీళ్లు తెల్లగా వెన్నెల్లో మెరుస్తున్నాయి. జాన్ కరిగిపోయాడు. కదలిపోయాడు.

"అమ్మగారూ...." జాన్ మళ్ళీ మామూలు జాన్ అయ్యేడు.

"జాన్....అలా పిలవకు.... మళ్ళీ అన్నయ్యలాగే....యిందాకటిలా సుజా....అని పిలు" బెక్కుతోనే అంది వడిలోంచి లేవకుండా-

జాన్ చేయి సుజాత వీపుని ప్రేమగా నిమురుతోంది. అందులో ఎంతో అనురాగం వుంది.


"సుజీ... లే...." బలవంతంగా సుజాతని ఎత్తి కూర్చోపెటాడు. జాన్ మొహంలో ప్రశాంతత పులుముకొంది.

కాని సుజాత ఏడుస్తూనే వుంది.

సుజాత కన్నీటిని తుడిచాడు

చూడు ...సుజీ.... పోయినవాళ్ళు ఎన్నడూ

జోస్యం -నేరెళ్ళ కృష్ణమూర్తి సాయిరాం



ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న

# ఆంధ్రభూమి

సచిత్ర మాసపత్రిక

వచ్చేసింది! వచ్చేసింది!!

'నేటి మాసపత్రికలలో మేటిపత్రిక' అని చెప్పడానికి ప్రారంభ సంచికలో మచ్చుకు కొన్ని ముచ్చట్లు!

* మొదటి బహుమతి పొందిన పోటినవల
* పోటినవలల పోటీ ఫలితాలు
* సాహిత్య అకాడెమీ అవార్డు అందుకున్న డా. సి. ఆనందారామం, పోల్కంపలి శాంతా దేవి సీరియల్స్
* ఈనెల ప్రత్యేకం(?) - పులికంటి కృష్ణారెడ్డి
* ఫోటో కార్టూన్, క్రయిమ్‌కధ, ఈ కధ ఇంతే, విజ్ఞానభూమి, వనితా వేదిక, కామశాస్త్రం, ఇంటర్‌వ్యూ, పుణ్యభూమి, సినిమా మొదలైన అనేక శీర్షికలు!
* ప్రముఖ రచయిత(త్రు)లు మధురాంతకం రాజారాం, బలివాడ కాంతారావు, భూపతి, మల్లాది వెంకట కృష్ణమూర్తి, ద్విభాష్యం సూరీడు కథలు.
* పాఠకులు ఆసక్తిగా పాల్గొనడానికి ఛాయాగీతం, క్విజ్‌పోటీ
* పేజీ పేజీలోను మీరు మోజుపడే కార్టూన్‌లు, జోకులు, ట్రిమీలు.... ఎన్నెన్నో!

సరికొత్త గెటప్‌లో వెరైటీ పత్రిక
మార్కెట్‌లో వున్న పత్రికలన్నింటికంటే
ఎక్కువ పేజీలు 228

వెల మామూలే 3 రూపాయలు

రారు. మనం వాళ్ళతో పోలేం. నీవు మీ అన్నయ్య కోరినట్లుగా పెద్ద హోదాలో వున్నావ్. అతని ఆశ నెరవేరింది-అతని ఆత్మ శాంతిస్తుంది ... నిన్ను తప్పక దీవిస్తాడు...." చాల లాలనగా అన్నాడు.

సుజాత వెక్కిళ్ళు తగ్గాయి జాన్ రెండు చేతులనీ. తన బుగ్గలకు రాసుకుంది. సంతృప్తిగా కళ్ళుమూసుకుంది ప్రక్కనున్న వానిటీ బాగ్ తెరచింది అయిదు పచ్చనోట్లు తీసి జాన్ చేతిలో పెట్టింది.

జాన్‌కి ఎందుకో అర్థంకాలేదు వింతగా చూశాడు.

"జాన్ ....మా అన్నయ్య పుట్టినరోజు రేపు ముప్ఫయిని. వాడు బ్రతికివుంటే వాడికి నేను తప్పక బట్టలు పెట్టి దీవెనలు పొందే దానిని. నీవన్నట్టుగా, పోయినవాడు ఎలాగూరాడు" సుజాత ఆగింది-

జాన్‌కి ఇంకా అర్థంకాలేదు. సుజాత మొదలెట్టింది. "జాన్ యీ చెల్లాయి నీకు యిచ్చిన కానుక రేపు ముప్ఫయిన కొత్తబట్టలతో రావాలి. ఆ రోజు నీలో నా అన్నయ్యను చూసుకోవాలి. నీ దీవెనలు పొందాలి.... జాన్ నాకోరిక తీరుస్తావు గదూ...." చాల గోముగా అడిగింది.

జాన్ కళ్ళలోంచి. రెండు నీటిబొట్లు రాలి నోట మీదపడ్డాయి

"అలాగే అమ్మగారూ...." జాన్ సుజాత కేసి ప్రేమగా చూస్తూ అన్నాడు.

"మళ్ళీ మొదటి కొచ్చావ్ ....నేనుయిప్పుడు అమ్మగారిని కాదు. సుజాతని .... నీ చెల్లెలిని" సుజాత చిరుకోపంగా అంది....

"అలాగే....సుజీ" జాన్ చాల తృప్తిగా ఫీలయ్యాడు. "జాన్ ఈ సంగతి ఇంకెవ్వరికీ చెప్పకు, నీకూ నాకూ తప్ప ఎవరికీ తెలియకూడదు" సుజాత రహస్యంగా అంది.

జాన్ తలూపాడు-

నిముషాలు గడిచాయి సైకిలూ-డబ్బా చప్పుడూ వినిపిస్తూంటే. జాన్ సీట్లోంచిదిగాడు. అయిదు నిముషాల్లో జీపు సైకిలును వేసుకొని బయలుదేరింది-చంద్రుడు చల్లగా నవ్వాడు-

తర్వాత-

కొద్దిరోజులకు ముప్ఫయి తారీఖు వచ్చింది-కాని జాన్ కొత్తబట్టలు వేసుకొని సుజాత కోర్కె తీర్చలేకపోయాడు. కారణం జాన్ చాలా దూరం ట్రాన్స్‌ఫరు చేయబడ్డాడు. కానీ యిప్పటికీ జాన్‌కి తెలియని సంగతి ఒకటుంది.... అదే....సుజాతకి అసలు అన్నయ్యేలేడని !!